59

# గొఱ్ఱెపిల్ల పెండ్లివిందు

## (19:7-10)

నేను ఈ పాఠం సిద్ధపరచుతూ ఉండగా ఒక ఆహ్వానం వచ్చింది. అది ఒక పెండ్లి పత్రిక.

*ఆంగెలా కె రోపర్*
*శ్రీ. శ్రీమతి. డేవిడ్ రోపర్‌గారి కుమార్తె*
*మరియు డాన్ హారిష్‌లవ్ జాయ్*
*శ్రీ. శ్రీమతి. ఖేరీ లవ్ జాయ్ కుమారుడు*
*వారు వివాహ ప్రమాణ స్వీకారంతో దేవుని*
*మహిమపరుస్తున్న ఈ సందర్భంలో మీరు*
*పాల్గొనాలని గౌరవంతో ఆహ్వానిస్తున్నాం.*
*మన ప్రభువు సంవత్సరమైన 1998 డిశంబరు 12వ తేదీ శనివారమున*
*ఈ ప్రమాణ స్వీకారం చేయనైయున్నారు.*

ఆ ఆహ్వానం నాకు ప్రియమైనదిగా ఉంటుందని నీవు ఊహించగలవు. ఆలాటి ఆహ్వానంలో సంతోషించడం, ఎదురు చూడడం, నెరవేర్పు ఉంటుంది. ఆలాటి ఒక ఆహ్వానం ప్రకటన 19లో కన్పిస్తుంది – అది కూడ పెండ్లి పిలుపే, అనంతంగా ఎక్కువ ప్రశస్తమైనది.

19వ అధ్యాయంలో మన గత పాఠం "హల్లెలూయా!" పల్లవి మీద కేంద్రీకరింప బడింది. వచనం 6 వద్ద నేను నిరంకుశంగా నిలుపుచేశాను కాని ఆ గీతం ఏడవ వచనంలోనికి కొనసాగింది: "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది; ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదమని చెప్పగా వింటిని." (పేజీ 70 చూడు.) వివాహమనే చర్చనీయాంశం యింకా రెండు వచనాల్లో గుండా కొనసాగుతుంది. 8, 9 వచనాలను చదువుతూ ఉండగా, ఆహ్వానానికి ప్రత్యేకమైన శ్రద్ధను చూపించు:

> మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతిక్రియలు. మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను, " 'గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడినవారు ధన్యులని' వ్రాయుము," మరియు ఈ మాటలు దేవుని యథార్థమైన మాటలని నాతో చెప్పెను.

తరువాత, ప్రకటన దాని శిఖరాగ్రము చేరుకున్నప్పుడు, "నూతనమైన యెరూషలేము" అను ఆ పరిశుద్ధపట్టణము "తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చినట్టు" మనం చూడబోతాం (21:2).[1] "నూతన యెరూషలేము" "పెండ్లి కుమార్తె, అనగా గొఱ్ఱెపిల్ల యొక్క భార్యగా" వర్ణింప బడనుంది (21:9).

వివాహము అనే ఈ అలంకార భాష యొక్క ప్రాముఖ్యత ఏమి? గొఱ్ఱెపిల్లకును ఆయన పెండ్లి కుమార్తెకును వివాహం ఎప్పుడు జరుగుతుంది? వివాహపు విందు అంటే ఏమి, ఆహ్వానం ఎవరికి యివ్వబడింది? దీనితో మనకు సంబంధం ఏమి? ఈ పాఠంలో, వీటికిని యింకా యితర ప్రశ్నలకును జవాబులివ్వ ప్రయత్నిద్దాం. "గొఱ్ఱెపిల్లతో నాకున్న సంబంధమేమి?" అని ప్రతివ్యక్తి అడుగుకొనేలా ప్రోత్సహించటమే మన ఉద్దేశం. "నేను గొఱ్ఱెపిల్ల రాకకు సిద్ధంగా ఉన్నానా?"

## చర్చనీయాంశాలు

ప్రకటన 19:7-9 "పాత నిబంధన ఆలోచనను ముప్పేటకంటె తక్కువ కాక కలిపి వేయడం, ఇదంతా ముందుగా క్రైస్తవ సాహిత్యంలో ఉపయోగించబడింది, కాని ఒక ఒంటరియైన సందర్భంలో కాదు."[2]

దేవునికి, మానవ జాతికి మధ్య గల బాంధవ్యాన్ని మొదట వివాహం అనే సింబాలిజం క్రింద ఉదహరించబడింది. పాత నిబంధనలో, ఇశ్రాయేలు దేవునికి పెండ్లి చేయబడినట్టు చిత్రింపబడింది (యెషయా 50:1; యిర్మీయా 2:32; హోషేయ 2:19, 20).[3] ఈలాటి అలంకారపు భాష క్రొత్త నిబంధనలో తిరిగి చెప్పబడింది.[4] వివాహపు సింబాలిజం సువార్త రచనల గుండా పరుగిడుతుంది. పెండ్లి కుమారుడు అతని స్నేహితులను గూర్చి మనం చదువుతాం (మత్తయి 9:15; 25:1; మార్కు 2:19; యోహాను 3:29), పెండ్లి విందు, పెండ్లి వస్త్రము అనేవాటిని గూర్చి కూడ ఉంది (మత్తయి 22:2, 11, 12; లూకా 12:35, 36 కూడ చూడు).

తరచుగా పౌలు సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా మాట్లాడాడు. కొరింథులోని సంఘానికి అతడిలా చెప్పాడు, "పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని" (2 కొరింథీయులకు 11:2). "మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" అని రోములోని క్రైస్తవులకు అతడు తెలిపాడు (రోమా 7:4). ఈ చర్చనీయాంశం మీద కొట్టవచ్చినట్టు కన్పించే లేఖన భాగం ఎఫెసు సంఘపు ఉత్తరంలో ఉండవచ్చు:

> పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని

> పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను. ... ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు. ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను (ఎఫెసీయులకు 5:25-32).

వివాహపు బాంధవ్యంకంటె దగ్గరైనది లేక సన్నిహితమైనది మానవ బాంధవ్యాలలో మరేదియు లేదు. వివాహము ఏమి అయ్యుండాలో ఏది కాగలదో ప్రతి ఒక్కదాన్ని గూర్చి ఆలోచించు. ఇదంతా, మరియు యింతకు మించినది క్రీస్తు ఆయన సంఘము మధ్యగల సంబంధమందు ఉంది.

రెండవ విశేషము భోజనము లేక విందు, సహవాసానికిని సంతోషించడానికిని రూపము లేక అలంకారం. పాత నిబంధనలో, క్రైస్తవ్యం యొక్క సార్వత్రికమైన దీవెనలను ప్రవచించడానికి ఈ అలంకారము ఉపయోగించబడింది: "ఈ పర్వతముమీద సైన్యముల కధిపతియగు యెహోవా సమస్తజనముల నిమిత్తము క్రొవ్వినవాటితో విందు చేయును ... మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మ్రింగివేయును. ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖముమీది బాష్పబిందువులను తుడిచివేయును" (యెషయా 25:6-8ఎ). "మరియు జనులు తూర్పునుండియు పడమటనుండియు ఉత్తరమునుండియు దక్షిణమునుండియువచ్చి, దేవుని రాజ్యమందు భోజనపు బల్లయొద్ద కూర్చుందురు" (లూకా 13:29).[5]

భోజనం చేయడంకంటెను కొన్ని వాస్తవాలు ఎక్కువ సాధారణంగా ఉంటాయి. ఏది కాకపోయినా, ప్రత్యేకమైన సందర్భాలు ఏర్పడినప్పుడు, తప్పకుండా ఒక ఉత్సవంలో అవసరమైన భాగం యితరులతో కలిసి భోజనం చేయడానికి కూర్చుంటాం.

ఈ అలంకారంలో మూడవ విశేషమైన సంగతి వస్త్రాలు ధరించుకొనడం ప్రవర్తనను మార్చుకొనడాన్ని రెప్రజెంట్ చేస్తుంది (ఆదికాండము 35:2; యెషయా 52:1; 61:10; జెకర్యా 3:4). పాపపు మార్గాలను విసర్జించి నీతిని "ధరించుకొనుడి" అంటూ పౌలు తరచుగా క్రైస్తవులకు తెలియజేస్తుండేవాడు (రోమా 13:12, 14; ఎఫెసీయులకు 4:22, 24; కొలస్సయులకు 3:8-10).

## పూర్వ గాధ

వివాహములు, విందులు, వస్త్రాలు - అనే ఈ మూడు రూప చిత్రాలు ప్రకటన 19లో ఎలా మిశ్రము చేయబడతాయో అభినందించడానికి, యూదుల వివాహపు ఆచారాలను గూర్చి ఎరగడం అవసరం. కొన్ని విధానాల్లో వారి ఆచారాలు మన ఆచారాల్లాగే ఉంటాయి; కొన్ని విధానాల్లో అవి వేరుగా ఉంటాయి.[6]

యూదుల వివాహపు విధానం ప్రధానం[7] చేయడంతో ఆరంభమౌతుంది. ప్రధానమంటే మన ఎంగేజ్మెంటువంటిది, కాని అది యింకా ఎక్కువగా బంధించునదై ఉంటుంది. ఒక స్త్రీ ఒక పురుషునికి ప్రధానం చేయబడిన తరువాత, వివాహోత్సవం జరుగకపోయినా, పక్కాగా కార్యక్రమాలు ముగియకపోయినా, ఆమె అతని భార్యగా

భావింపబడుతుంది (ఆదికాండము 29:21 చూడు). ఆమె తన భర్తకు నమ్మకముగానుండ ఎదురు చూడబడుతుంది (ద్వితీయోపదేశకాండము 22:23, 24). ఈ బాంధవ్యం మరణంవలన గాని పరిత్యాగంవలన గాని మాత్రమే తెంచివేయబడుతుంది.

మరియ యోసేపుల ప్రధానమే దీనికి చక్కగా తెలిసిన ఉదాహరణయై ఉండవచ్చు. "మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను" (మత్తయి 1:18). "యోసేపు ... ఆమెను విడనాడ ఉద్దేశించెను" (19 వ.); అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత "–దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది" (20 వ.). "దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారము చేసి, తన భార్యను చేర్చుకొనెను" (24 వ.). అక్షరార్థంగా, 20వ వచనంలో "నీ భార్యయైన మరియ" అని యోసేపు చెప్పబడ్డాడు, 24వ వచనంలో "అతడు తన భార్యను చేర్చుకొనెను"[8] మరియ యోసేపుకు ప్రధానం చేయబడినప్పుడే, వివాహపు కార్య కలాపము జరుగక ముందే భార్య అయ్యింది.

పరిస్థితులను బట్టి ప్రధానం చేయబడిన కాలం తక్కువైయుండవచ్చు లేక పెచ్చుదై ఉండవచ్చు,[9] సహాయ వ్యవధికి సంబంధం లేకుండనే. ఈ కాలం ఎదురు చూపు, పవిత్రత, సిద్ధపాటు అనే లక్షణములను కలిగియుంటుంది. సిద్ధపాటులో భాగంగా, పెండ్లి కుమార్తె పెండ్లి వస్త్రాలను సిద్ధం చేసికొంటుంది. పెండ్లి కుమారుని సిద్ధపాటులో కట్నం చెల్లించడం జరుగుతుంది (ఆదికాండము 34:12 చూడు).

చివరికి పెండ్లి చేసికొనే సమయం వచ్చింది. ఈ ఉత్సవాలను Hendriksen వర్ణించాడు:

> పెండ్లి కుమార్తె సిద్ధపడి తన్నుతాను అలంకరించుకొంటుంది. పెండ్లి కుమారుడు చక్కగా ఉడుపులు ధరించుకొని, తన స్నేహితులచే వెంబండించబడినవాడై, పాడుకొంటు దివిటీలు పట్టుకొనిన, ప్రధానం చేయబడిన ఆమె యింటికి సాగుతాడు. అతడు పెండ్లి కుమార్తెను పుచ్చుకొని తీసికొనిపోతూ, మరల వచ్చే ఊరేగింపుతో తన సొంత యింటికి లేక తన తల్లిదండ్రుల యింటికి చేరుకుంటాడు, ...[10]

ఆహ్వానితులైన అతిథులు[11] ఒక వారమో, లేక రెండు వారాలో జరిగే పెండ్లి విందులో ఆనందముగానున్న జంటతో కలిసియుంటారు. అది సంతోషించు కాలమై ఉంటుంది.[12]

ప్రభువైన యేసుకును తన్ను వెంబడించేవారికిని మధ్య ఉండే ప్రత్యేకమైన బాంధవ్యాన్ని మనస్సులో నాటేలా చెప్పడానికి ఈలాటి అలంకారాన్ని క్రొత్త నిబంధన వినియోగించింది. సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా పౌలు చిత్రించిన సంగతి మనం ముందుగానే చూచాం. తన పెండ్లి కుమార్తెకొరకు ప్రభువైన యేసు చెల్లించవలసిన వెల తన సొంత రక్తమే (అపొస్తలుల కార్యములు 20:28). రమ్యమైన ఒక పాత పాట యిలా ప్రకటిస్తుంది,

> పరలోకంనుండి ఆయన ఆమెను వెదకుతూ వచ్చారు
> తన పరిశుద్ధమైన పెండ్లి కుమార్తెగా ఉండుటకు,
> తన స్వరక్తంతో ఆయన ఆమెను కొన్నారు,

ఆమె జీవముకొరకు ఆయన మృతినొందారు.[13]

మనం బాప్తిస్మం పొందినప్పుడు, మనం ఆ సంఘంలో భాగంగా చేర్చబడ్డాం (అపొస్తలుల కార్యములు 2:47; 1 కొరింథీయులకు 12:13[14]), ఆలాగున పెండ్లి కుమార్తె భాగమయ్యాం. ప్రస్తుత కాలంలో, మనం "ప్రధానం" చేయబడిన కాలంలో ఉన్నాం, పెండ్లి కుమారుడు వచ్చి "యింటికి[15] కొనిపోతాడని" కనిపెట్టుతున్నాం. "భూమిమీదనున్న సంఘం రెండు కాలాలకు మధ్యనున్నది, నిజంగా క్రీస్తుకు ప్రధానం చేయబడి, నిబంధన పరిపూర్ణతకు వేచియుంది."[16] ప్రభువైన యేసుతో మనకున్న సంబంధం మధురమైనది (1 పేతురు 1:8), ఆయనను మనం ముఖా ముఖిగా చూచునప్పుడు అది అతి మధురంగా యింకను ఉండబోతుంది (1 యోహాను 3:2). మనం వేచియున్న కాలం ఎదురు చూచుట, పవిత్రంగా ఉండుట, సిద్ధపడుట అనే లక్షణములు కలిగియుంటుంది.

నేడో రేపో, తమ ప్రమాణములకు నమ్మకంగా ఉన్నవారికొరకు ప్రభువైన యేసు వస్తారు ఆయన తన శిష్యులకు యిలా తెలిపారు: "నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్దనుండుటకు మిమ్మును తీసికొని పోవుదును" (యోహాను 14:3). తన పెండ్లి కుమార్తెను తనదని చెప్పుకొనడానికి "తన మహిమతో పెండ్లి కుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చును" (మత్తయి 25:31). అప్పుడు సిద్ధపడినవారు, "ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము" (1 థెస్సలొనీకయులకు 4:17).

మనం జరుపుకొనే వైభవోత్సవము – పెండ్లివిందు, నీకిష్టమైతే – ఒక వారం కాదు రెండు వారాలు కాదు నిత్యత్వమంతట. ప్రభువు మనతో నివసిస్తారు, మనం ఆయన ప్రజలమైయుంటాం. "దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రకటన 21:3, 4)!

ఇది బహు రమ్యమైన చిత్రం కాదా – ఈ రెండు ఆత్మ సంబంధమైన బాంధవ్యాలను మనం ప్రస్తుతం ఎంజాయ్ చేస్తూ నిత్యత్వంలో మనం అనుభవించే దానికొరకు కనిపెట్టుతున్నాం.

**ఆనందము (19:7ఎ)**

ప్రకటన 19:7–10లోని ప్రాథమిక ఉద్ఘాటన అది. అయితే లేఖనంలో మనం ఆలోచింపవలసినవి, వివరించవలసిన తలంపులు ఉన్నాయి. ఇప్పుడు మనం లేఖనాన్ని చదువుదాం.

జయించిన సమూహము దేవునికి స్తుతిని పాడుతున్న చిత్రాన్ని మరల చూడు. మొదటిగా, దేవుడు ఏమి జరిగించాడో, దానికి వారాయనను స్తుతించారు (1–4

వచనాలు). తరువాత, ఆయన ఏమి చేస్తున్నాడో దానికి స్తుతించుతున్నారు (5, 6 వచనాలు). చివరిగా (ఇక్కడ మన పాఠ్య భాగం ఆరంభమౌతుంది), ఏమి చేస్తానని ఆయన వాగ్దానం చేశాడో, దానికై వారాయనను స్తుతించారు: "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది; … గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదము" (7 వ.).

"సంతోషించి," "ఉత్సహించు" అనే క్రియా పదములు క్రొత్త నిబంధనలో మరొక చోట మాత్రమే కన్పిస్తాయి, అది మత్తయి 5:12లో: "సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి." రెండు లేఖనాలు ప్రాథమికంగా అదే సంగతిని తెలుపుతున్నాయి: కాలాలు కఠినంగా ఉండవచ్చు; దినాలు చీకటిగా ఉండవచ్చు; నీ చెక్కిళ్లు కన్నీటితో తడిచిపోవచ్చు – అయితే శ్రేష్ఠమైన రోజు ముందుంది. ప్రభువు తనవారికొరకు వస్తారు! "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది" అనేది "పరలోకమందు మీ ఫలము అధికమగును" అనేదానితో సమానం!

వివాహపు ఆచారాలు కాల కాలానికి, చోటు చోటుకి మారుతూ ఉంటాయి, కాని ప్రతి స్థలంలోను ఒక్క ఉద్వేగము తన స్వభావాన్ని తెలుపుతుంది: అది ఆనందం. నా మనస్సు నేను ఆస్ట్రేలియాలో ఉన్న దినాలకు వెళ్లుతుంది: చికెన్ డిన్నర్స్‌నుండి "ప్రియమైన బోన్స్" దాచుకున్న అనేకమంది యువతులు, తమ వెడ్డింగ్ సెలెబ్రేషన్స్‌లో ప్రతి టేబుల్‌మీద ఒకటి పెట్టేలా సేవ్ చేసికొన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం టర్కీకి టూర్ వెళ్లినప్పుడు ట్రక్కులో పెండ్లి కుమారి, ఆమె కుటుంబము, పెండ్లి కుమారి యొక్క భూ సంబంధమైన సొత్తుతో – పెండ్లి కుమారుని యింటికి తరలిపోతున్నారు. ఇటీవల జ్ఞాపకాల్లో రొమేనియా లోని బ్రసోవ్‌లో పార్కునందు ఇక్కడ అక్కడ చెదరియున్న ఒక వెడ్డింగ్ పార్టీ (పెండ్లి కుమార్తెలు తెల్లని వెడ్డింగ్ గౌన్స్‌లో) ఉన్నారు. నేను వర్ణించిన ప్రతి దృశ్యంలోను ఒక విషయం కామన్‌గా ఉంది: జనులు నవ్వు ముఖాలతో ఉన్నారు; జనులు సంతోషంగా ఉన్నారు; జనులు ఆనందిస్తున్నారు.

అలాగే, ప్రభువు తన పెండ్లి కుమార్తెని తన సొంతం చేసికొనడానికి వచ్చే సమయం ఉత్సయించే సమయం. అంటే, ఆయన రాకడ కొరకు సిద్ధపడినవారికి అది సంతోషించే సమయం.

## సిద్ధపాటు (19:7బి, 8)

ఇది మనలను 7వ వచనం చివరికి తీసికొని వస్తుంది, ఆ సమూహము పాడిన పాట యొక్క ముగింపుకు తెస్తుంది: "ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొని యున్నది" (7బి వ.).

పెండ్లికొరకు సిద్ధపడడంలో నీవు ఎప్పుడైనా నిమగ్నమైయుంటే, చేయవలసింది చాలా ఉంటుంది.[17] సిద్ధపడే విషయాలను గూర్చి మన లేఖన భాగం ఫోకస్ చేస్తుంది – పెండ్లి వస్త్రాలను సిద్ధం చేసికొనడం: "మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును

నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను, అవి పరిశుద్ధుల నీతిక్రియలు"[18] (8 వ.). వివాహాన్ని గూర్చి స్త్రీలు చర్చించడంలో, "పెండ్లి కుమార్తె డ్రస్ ఎలా ఉండాలి?" అనేది తప్పని సరియైన ప్రశ్నయైయుంటుంది. ఈ సందర్భంలో, "ప్రకాశములును నిర్మలములు నైన సన్నపు నారబట్టలు."

ప్రకాశములును, నిర్మలములును సన్నపు నారబట్టలు పవిత్రతకు సింబలైయుంది.[19] పౌలు యిలా అన్నాడు,

> ... క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను (ఎఫెసీయులకు 5:25–27).

మనం నీళ్లయందు ముంచబడినప్పుడు (బాప్తిస్మం పొందినప్పుడు), ప్రభువైన యేసు రక్తము మనలను మన పాపములనుండి కడిగివేస్తుంది (అపొస్తలుల కార్యములు 22:16). మన "జీవిత వస్త్రాలు" రక్తమునందు తెల్లగా చేయబడతాయి (ప్రకటన 7:9, 14); ప్రభువైన యేసునే మనం ధరించుకున్నవారముగా ఉండిపోతాం (గలతీయులకు 3:27). అప్పటినుండి మనం వాక్యపు వెలుగులో నడవవలసినవారమైయున్నాం. ఆ రక్తము మనలను కడుగుతునే ఉంటుంది (1 యోహాను 1:7). పెండ్లి కుమారుని కొరకు మనలను మనం పవిత్రంగా ఉంచుకోవాలి; మనము ఆయనకు నమ్మకముగా ఉండాలి.

8వ వచనం రెండు ఆలోచనలను జతచేస్తుంది: మన రక్షణలో దేవుని భాగం, మన భాగం. "ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు[20] ఆమెకియ్యబడెను" అనడంలో దేవుని భాగం సూచించబడింది. "ఇయ్యబడెను" అనే ప్రయోగం ప్రకటన అంతటిలో వినియోగింపబడినదై దేవుని స్వాధీనాన్ని నొక్కి చెప్తుతుంది (6:2, 8; 13:7, 14; 16:8). మన సొంత శక్తిచేత మన "వస్త్రాలను" శుద్ధి చేసికోగలిగే వీలే లేదు; దేవుని కనికరముమీద మనం ఆధారపడవలసిందే. శుద్ధీకరించు రక్తం లేకుండ, మన జీవితాలు "రోతయైన చింపిరి గుడ్డలై" ఉంటాయి (యెషయా 64:6; KJV). శుద్ధీకరింపబడడానికి ప్రభువు మనకు సాధనాన్ని, అవకాశాన్ని, బలాన్ని యిచ్చి – అటు తరువాత "ఆయన తన కృపవలన క్షమాపణను ప్రసాదిస్తారు. గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదము" (7ఎ వ.).

మన ప్రయాస ఏమియు అవసరం లేదని దీని భావం కాదు. రక్షణలో మన భాగం 8వ వచనపు మాటల్లో సూచించబడింది: "*అవి పరిశుద్ధుల నీతి క్రియలు.*"[21] "అంతము వరకు సహించినవారి నమ్మకమైన విధేయత యొక్క లెక్కింప శక్యముకాని క్రియలతో పెండ్లి కుమార్తె వస్త్రములు నేయబడినవని" ఈ ప్రయోగం సూచించవచ్చునని Robert Mounce అన్నాడు.[22] "బహు రమ్యమైన చిత్రాలలో యిది ఒకటి" అని H. L. Ellison వర్ణించాడు:

> ఈ పటము పరలోకము గొప్ప నేత మగ్గము ఉన్నట్టు బయలుపరచుతుంది; ప్రతి నీతి

క్రియ, అంటే, క్రీస్తునందు మనం ఉన్నందువలన లెక్కింపబడు ప్రతి క్రియ ఉత్పన్నం చేసేది, దూత నేతగాని యొద్దకు తీసికొనిపోబడుతుంది, అతడు పెండ్లి వస్త్రపు మూల వస్తువులో చేర్చుతాడు, పెండ్లి కుమార్తెకు కాక పెండ్లి కుమారునికి మహిమ తెచ్చేలా డిజైన్ చేయబడింది.[23]

Henry Swete యిలా రాశాడు, "సంఘమంతా సమిష్టియైన పవిత్రత ... యొక్క తెల్లదనంతో అలంకరింపబడి మెరయుచున్నట్టు కన్పిస్తుంది."[24]

రక్షణలో దేవుని పాత్రను గూర్చిన లేఖన భాగాలను మనుష్యుని పాత్రను గూర్చి పలికే లేఖన భాగాలను పండితులు నేడు సమాధానపరచ పోరాడుతున్నారు. మన రక్షణకు సంబంధించి, దేవుడే సమస్తం చేస్తాడని కొన్ని లేఖనాలు అన్నట్టుగా కన్పిస్తాయి; మనుష్యుడే సమస్తం జరిగిస్తాడని యితరమైనవాటిని వ్యాఖ్యానించవచ్చు (వాస్తవంగా అపార్థం చేయవచ్చు) సంఘర్షణగా కన్పించేవాటి మీద మనవలె ముందటి రచయితలు అక్కర కనుపరచలేదు. వారు దేవుని భాగాన్ని మహిమపరచారు; ఆయన లేకుండ, రక్షణయే లేదు. అదే సమయంలో, దేవుని రక్షణను అంగీకరించాలో లేదో ప్రతి వ్యక్తి నిర్ణయించుకొంటాడనేది వారు తేటపరచారు. Burton Coffman యిలా అన్నాడు: "దేవుడు [పెండ్లి కుమార్తెకు] వస్త్రములనిచ్చాడు, కాని తానే *వాటిని ధరించుకొనవలసి యుంది!*"[25]

పెండ్లి కుమారుని రాకడకు మనం ఎలా సిద్ధపడతాం? విశ్వాసము బాప్తిస్మముల ద్వారా పెండ్లి కుమార్తెలో భాగమైపోతాం, అటు తరువాత, "లోక మాలిన్యము అంటకుండ" మనలను మనమే కాపాడుకొంటూ ఉంటాము (యాకోబు 1:27). యోహాను యిలా అన్నాడు:

ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయను పోలియుందుమని యెరుగుదుము. ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడైయున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును (1 యోహాను 3:2, 3).

పౌలు యిలా వ్రాశాడు, "ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషమునుండి మనలను పవిత్రులనుగా చేసికొందము" (2 కొరింథీయులకు 7:1). రెండవ పత్రికలో పేతురు అదే పాయింటు చెప్పాడు (2 పేతురు 3:14).

ఒక స్త్రీ మీద పురుషుడు నిలుపగల మహా గొప్ప గౌరవం తన పెండ్లి కుమార్తెగా ఉండమని ఆమెను అడగడమే. ప్రభువైన యేసు ఆ ఘనతను మనమీద ఉంచారు! ఆ ఘనతను మనం గ్రహించి అభినందించినట్టు కనుపరచుదాం; ప్రభువునకు పరిశుద్ధమైన పెండ్లి కుమార్తెగా మనం ప్రవర్తించుదాం!

## ఆహ్వానము (19:9ఎ, బి)

పరిశుద్ధుల "సన్నపు నారబట్టలను" గూర్చి యోహాను ఆలోచిస్తుండగా, ఎవరో

ఒకడు పలికాడు: "మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను ..." (9ఎ వ.). RSV, NIVలో "ఆ దూత నాతో ఈలాగు చెప్పెను" అని ఉంది. 22:8, 9లో ఈలాటి సంభవాన్ని పోల్చి "someone" తెలుగులో "అతడు" అనేది దూతయై ఉండవచ్చు, ఒకవేళ దర్శనముల వరుసను పరిచయము చేసినవాడే అయ్యుండవచ్చు (17:1).[26] మాట్లాడినవాడు అపొస్తలునితో యిలా అన్నాడు, " 'గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడినవారు ధన్యులని' వ్రాయుము"[27] (9ఎ వ.). ప్రకటనలో యిది నాల్గవ ధన్యత; యిది సంఖ్యలోనే గాక, భావనలో కూడ కేంద్రమైయున్నది. పరలోకములో పెండ్లి ఉత్సవంలో భాగమైయుండే దానికంటె గొప్పదైన దీవెనను ఊహించలేం.

"పెండ్లి విందుకు పిలువబడినవారిని" గుర్తించడంలో కొంత తబ్బిబ్బు ఉంది, కాని ప్రభువువారి ఆహ్వానానికి అనుకూలంగా ప్రత్యుత్తరమిచ్చినవారే ఆహ్వానితులని సందర్భం సూచిస్తుంది – మరో మాటల్లో, నమ్మకమైన క్రైస్తవులు. ప్రేమ పూర్వకమైన ఆహ్వానం ప్రతి ఒక్కరికి యివ్వబడింది. "**ఆత్మయు** పెండ్లి కుమార్తెయు 'రమ్ము' అని చెప్పుచున్నారు; వినువాడును 'రమ్ము' అని చెప్పవలెను; దప్పిగొనినవానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము" (22:17). అయినప్పటికి, ఆహ్వానాన్ని అంగీకరించి దేవుని చిత్తానికి లోబరచుకొన్నవారు మాత్రమే ధన్యులు.[28]

తబ్బిబ్బు ఉంటుంది ఎందుకంటె సంఘంలోని నమ్మకమైన మనుష్యులతో పెండ్లి కుమార్తె కూడినదైయుంది అని ముందుగానే నొక్కి చెప్పాం; యిప్పుడేమో ఆహ్వానింపబడిన అతిథులు నమ్మకమైన సంఘ సభ్యులని అంటున్నాం.[29] ఒకరికంటె ఎక్కువమంది రచయితలు, "తన సొంత వివాహానికి పెండ్లి కుమార్తె ఆహ్వానింపబడిందని ఎవరైనా వినియుంటారా?" అంటూ అపహాస్యం చేశారు.[30] అపొకలిప్టిక్ భాష యొక్క ద్రవ స్వభావాన్ని ఈ విమర్శకులు అలక్ష్యం చేశారు. గొఱ్ఱె కాపరియన్నట్టు ఎవరైనా విని యుంటారా? కానప్పటికి, ప్రకటనలో, గొఱ్ఱెపిల్లయే కాపరి (7:17). అలాగే, 19వ అధ్యాయంలో, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవానికి సంబంధించిన ఒక విషయంలో నమ్మకమైన వారు పెండ్లి కుమార్తెయని మొదట పరిశుద్ధాత్మ బయలుపరచి, తరువాత రెండవ విషయంలో నమ్మకమైనవారు అతిథులని చిత్రించాడు. క్రొత్త నిబంధన అంతటితో యిది అనుగుణ్యంగా ఉంది, క్రీస్తును వెంబడించేవారిని కొన్నిసార్లు పెండ్లి కుమార్తెగాను (రోమా 7:2–4; 2 కొరింథీయులకు 11:2; ఎఫెసీయులకు 5:23–33 చూడు), మరికొన్నిసార్లు వారినే పెండ్లి కుమారుని స్నేహితులు గాను చిత్రిస్తుంది. (మత్తయి 9:15; 25:1లను చూడు.)

మనలో ప్రతి ఒక్కరం గొఱ్ఱెపిల్ల యొక్క పెండ్లికి పిలువబడినవారమే, అయితే మనం ఆ ఆహ్వానాన్ని అంగీకరిస్తామో లేదో అది మనకు సంబంధించింది. నేను అంగీకరించని అనేక ఆహ్వానాలు నాకు వస్తాయి – సమయం లేకపోవడంవలన గాని, (కొన్నిసార్లు) శక్తిలేకపోవడంవలన గాని, అభిలాష లేకపోవడంవలన గాని నేను స్పందించేది లేదు. అప్పుడప్పుడు, ఆహ్వానాన్ని నిరాకరించినందుకు బాధపడతాను. ప్రభువు యొక్క పెండ్లివిందు పిలుపును నిరాకరించిన ప్రతి ఒక్కరు నిత్యత్వమంతటను పశ్చాత్తాప పడతారు. (మత్తయి 22:13 చూడు.)

"గొఱ్ఱెపిల్ల పెండ్లి విందు" అని పిలువబడే పరలోక సంబంధమైన మహోత్సవంలో నిత్యత్వమందు చేరడానికి ఆహ్వానించబడిన దానికంటె శ్రేష్ఠమైన దీవెనను నీవు పొందలేవు. అది మనస్సులోనుంచుకొని అంగీకరించవలసిన ఆహ్వానమైయుంది.

## నిశ్చయత (19:9బి)

ఈ ప్రతిపాదన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి పరలోకపు వర్తమానికుడు మరల పలికాడు: "ఈ మాటలు దేవుని[31] యథార్థమైన మాటలని నాతో చెప్పెను" (9బి వ.). ఈ ప్రతిపాదన ప్రకటన[32] అంతటిని గూర్చి చేయవచ్చు. 17:1లో ఆరంభమైన భాగానికి యిది సంగ్రహమని అనేకులు భావిస్తారు. బహు నిశ్చయంగా, మనం చదువుతున్న లేఖన భాగాన్ని గూర్చి అది చెప్పబడింది. అవిశ్వాసులు దేవుని వాగ్దానాలను అపహసించవచ్చు, కాని మనం వాటిని నమ్ముకోవచ్చునని ప్రభువు మనలను కోరతారు!

అది క్రైస్తవులకు అభయం కావాలి. "తాను నిలిచియున్నట్టు కనుగొన్న పరిస్థితుల్లో సంఘమునకు అది గొప్ప పాయింటు. హింసింపబడుతున్న వేదనకరమైన దినములలో హింసింపబడుతున్న పరిశుద్ధులే నిజంగా ఆశీర్వదింపబడినవారు, వారిని హింసించేవారు కారని క్రైస్తవులు తెలిసికొనవలసిన అవసరముంది"[33] అని 8వ వచనంలోని సందేశాన్ని Leon Morris గారు గుర్తించాడు. నేడు మనకు యింకను ఈలాటి అభయం కావలసియుంది. Michael Wilcock "క్రైస్తవులు సంపూర్ణ దృక్పథాన్ని అది మార్పు కలిగించాలి. తనవంతు అనే భావాన్ని అది పునరుద్ధరించాలి, అందును బట్టి తన నిశ్చయత, తన నిరీక్షణ, తన నమ్మిక, ధైర్యము, ఆనందము (పునరుద్ధరింపబడాలి). అది సమస్యలను నిర్వహించగలిగేవిగా చేస్తాయి."[34] అతడు ఉపయోగించిన ఆఖరి పదం నాకు నచ్చింది: గొఱ్ఱెపిల్ల వివాహోత్సవంపై ఉపదేశం మన సమస్యలను వేటినైన నిర్వహించగలిగేలా చేస్తాయి.

## కేంద్రము (ఫోకస్) (19:10)

7నుండి 9 వచనాలవరకు గల మహా గొప్ప సత్యాలు యోహానుకు బయలుపరచబడి నప్పుడు, ఎదురు చూడని ఒక దానిని, ఈ గొప్ప అపొస్తలుని స్వభావము కాని ఒక దానిని అతడు జరిగించాడు: "నేను అతనికి సమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా ..." (10ఎ వ.) అని అతడన్నాడు.

ఈ అంగీకారాన్ని సౌలభ్యం చేయడానికి కొంతమంది వ్యాఖ్యానకర్తలు చెప్పుకో దగినంత సమయాన్ని గడిపారు: మాట్లాడుతున్న వ్యక్తి యేసు అని యోహాను తప్పుగా భావించినట్టు ఒక వ్యక్తి సిద్ధాంతీకరించాడు. అది నిజంగా జరుగలేదని ఒక వ్యక్తి నిగ్గదీశాడు, అది కేవలం దర్శనంలో భాగమేనని అన్నాడు. ఆసియా మైనర్‌లో దేవదూతలను ఆరాధించినవారి ప్రయోజనం కొరకు ఆ సంఘటన అంతా ఒక ప్రయోగం మాత్రమేనని యింకొకడు ఒప్పింపబడ్డాడు. (కొలస్సయులకు 2:18 చూడు.) యోహాను ఎలా చెప్పాడో ఆలాగే జరిగిందని నేను నమ్ముతున్నాను. తాను ఏమి చేశాడో దాన్ని

రికార్డు చేసేటప్పుడు యోహాను చెంపలు మండుతున్నాయి.

తమ పొరపాట్లను గూర్చి చెప్పడం దైవప్రేరేపిత రచయితలకు అసాధారణం కాదు. తన ఉద్రిక్తత స్వభావంవలన వాగ్దాన భూమిలో ప్రవేశించే అవకాశాన్ని కోల్పోయిన సంగతిని దాఖలు చేయడానికి మోషే వెనుకాడలేదు (సంఖ్యాకాండము 20:1-13). మార్కు వ్రాసిన సువార్త రచన పేతురు యిచ్చిన సందేశంననుసరించినదే. ప్రభువును ఎరుగనని తాను ముమ్మారు పలికిన సంగతి చెప్పడానికి పేతురు వెనుకాడలేదు (మార్కు 14:66-72).

యోహాను యొక్క తాత్కాలికమైన తప్పు, తాను నరుడైయుండి బలహీనతకు గురియైయున్నాడనడానికి రుజువైయుంది. ప్రకటన 19:10కి ముందు యోహాను గడియ గడియకు దర్శనములచేత ఫిరంగి గుండ్లలా మోగించబడ్డాడన్న విషయం మనస్సులో ఉంచుకో. నీవు నేను ప్రకటనను కొంతసేపు చదివి బ్రేక్ (విరామం) తీసికొంటాం; అయితే యోహాను యొక్క చెవులు కండ్లు బహు గంభీరమైన దర్శనాలు, ఆశ్చర్యకరమైన సింబల్స్, వశపరచుకునే సత్యాలతో నింపబడుతునే ఉన్నాయి. అతని కండ్లు జిగేల్ అంటూ, అతని చెవులు గింగురుమంటూ ఉండేయి. గొఱ్ఱెపిల్ల యొక్క పెండ్లి విందును గూర్చి తెలియజేసి, ఈ సంగతులు సత్యమైనవని దేవుని వర్తమానికుడు అభయం ఆశ్చర్యంగా యిచ్చాడు. దీని అంతటితో యోహాను ఉక్కిరి బిక్కిరి చేయబడియుంటాడు. నేనైతే ఆలాగే చేయబడియుంటానని నాకు తెలుసు. యోహానును విచారపెట్టాలనే ఉద్దేశంతో యిది వ్రాయించబడలేదు. మనలను ఒక పాఠం నేర్చుకోమని దేవుడు కోరాడు.

యోహాను తన పాదముల యొద్ద పడగానే, మాట్లాడుతున్న వ్యక్తి దిగ్భ్రమచెందాడు: “వద్దు సుమీ. నేను నీతోను, యేసునుగూర్చిన సాక్ష్యము చెప్పు[35] నీ సహోదరులతోను సహదాసుడను.”[36] (10బి వ.). (మాట్లాడే వ్యక్తి దూత అనుకుంటే) దూతలకును, నరులకును మధ్య ప్రాథమిక వ్యత్యాసాలుంటాయి (హెబ్రీయులకు 2:6-8), కాని దేవ దూతలును నమ్మకమైన క్రైస్తవులును[37] దేవుని దాసులైయున్నారు (కొలస్సయులకు 4:7; హెబ్రీయులకు 1:7, 14). వీరిలో ఎవరినీ పూజింపకూడదు.

“దేవునికే నమస్కారము చేయుము” అని వర్తమానికుడు యోహానుకు తెలిపాడు (10సి వ.). దాదాపుగా 70 సంవత్సరాల ముందుగా, ప్రభువైన యేసు యిలా అన్నాడు, “ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను” (మత్తయి 4:10). వారిమీద ఏలాటి ఒత్తిడి పెట్టినా, ఆనాటికి ప్రకటన 19:10 వర్తమానమేమంటే – క్రైస్తవులు చక్రవర్తిని పూజింపకూడదు.[38] మనస్సుల్లోను, హృదయాల్లోను ప్రభువుకంటె ముందుకు ఎవరు ఉండకూడదు. కొందరు యింకను దేవదూతలకు భక్తిని కనుపరచేవారున్నారు. కొందరు మత నాయకులకు భక్తిని కనుపరచేవారున్నారు, కాని ఈ లేఖన భాగము, 22:8, 9 అనేవి ఖచ్చితంగా ఈలాటి స్వభావాన్ని (చేయవద్దంటాయి) కలిగి ఉండవద్దంటాయి.[39] బహు సాధారణంగా, ఈ లోక సంబంధమైన సంగతులను మనకు “విగ్రహాలుగా” మారిపోయేటట్టు అనుమతిస్తాం (కొలస్సయులకు 3:5). బైబిలు బహు తేటగా మాట్లాడుతుంది: దేవుడు మాత్రమే ఆరాధింపబడాలి (14:7; 19:5).[40]

“యేసుని గూర్చిన సాక్ష్యము (ప్రవచన ఆత్మయని) ప్రవచన సారమని” (19:10డి)

వక్త తీర్మానించి, సత్యమును గూర్చి క్రిప్టిక్ సందేశాన్ని యిచ్చాడు: ప్రవచనము దైవప్రేరేపితమైన ఉపదేశము. "ఆత్మ" అనే పదం యిక్కడ ఏదో ఒక ప్రత్యేకమైన వాస్తవిక అర్థంతో బహుశ ప్రయోగించి ఉండొచ్చు: "ఆత్మ నియమం"[41] (లాంటిది). "ఆత్మ" అనే పదమునకు బదులుగా "సారం"[42] అనే పదం ఈ వాక్య భాగంలో ఉపయోగించవచ్చు. ఈ వచనం నొక్కి చెప్పేది "యేసు" అనే పదం దైవప్రేరేపితమైన ప్రవచన సారము యేసునుండి ఆయనను గూర్చిన ఉపదేశ సారమే (లూకా 24:44; యోహాను 5:46 చూడు). నరులు హెచ్చింపబడకూడదు; దేవదూతలు హెచ్చింపబడకూడదు; ప్రభువైన యేసు మాత్రమే హెచ్చింపబడాలి.[43]

గనుక ఎవరు యేసును పంపారో, సాక్ష్యాన్ని ఎవరు బయలుపరచారో, గొఱ్ఱెపిల్ల పెండ్లి విందు సమీపంగా ఉందని ఎవరు హామీ యిచ్చారో ఆ దేవుని మనం ఆరాధించుదాం! "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదము" (19:7).

## ముగింపు

కొందరు మన లేఖన భాగాన్ని అక్షరార్థం చేయజూచారు: అక్షరార్థమైన ఒక పెండ్లి కార్యక్రమం పరలోకంలో జరుగుతుందని వారు చూస్తారు. ప్రధానం చేయడంలో పౌలు నడిపించిన పాత్రను వహించినందున పౌలు ఉత్సవాన్ని జరిగిస్తాడని ఒక ప్రీచర్ అన్నాడు (2 కొరింథీయులకు 11:2). భాష సింబాలిక్ అనే సంగతి మనస్సులో ఉంచుకో. ఈ సింబాలిజం మనోహరంగాను, పులకరింపజేసేదిగాను కదిలించునదిగాను ఉంది – అయినా అది సింబాలిజమే.

మనం వినగా సువార్త ప్రకటింపబడుతున్నప్పుడు నీవు నేను మన పరలోకపు ఆహ్వానాన్ని పొందుతాం. మనం యేసునందు విశ్వాసముంచి నీటియందు ముంచబడి నప్పుడు, మనము క్రీస్తుకు (ప్రధానం) చేయబడినవారమౌతాం. మనకు నూతనమైనదియు ఉత్సాహముతో కూడినదియునైన సంబంధం మనం క్రీస్తుతో కలిగియుంటాం. ఆయన మనలను ప్రేమిస్తూ మన విషయమై అక్కర కలిగియుంటారు. ఏదియెలాగున్నా, ఆయన వచ్చి తన పెండ్లి కుమార్తెను తోడుకొని పోయినప్పుడు, అంతకంటె ఎంతో అద్భుతమైన సంబంధం కొరకు ఎదురు చూస్తూ ఉంటాం.

ఒకనాడు – అది త్వరగా కావచ్చు కాకపోవచ్చు – ఆ రోజు వస్తుంది. అప్పుడు ప్రతి ఒక్కరు క్రీస్తు న్యాయ పీఠము యెదుట ప్రత్యక్షం కావాలి (20:11–15), అప్పుడు తనవారెవరో ఆయన గుర్తిస్తారు. అప్పుడు, "–నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" అనే ఆయన మాటలు వినగలిగితే ఎంత భాగ్యమో (మత్తయి 25:34). యేసుతో మనకున్న బంధము పూర్తి అయినది గాను; శాశ్వతమయ్యింది గాను వివాహపు వేడుకలు ఆరంభమౌతాయి!

యేసుతో నీకున్న సంబంధం ఎలాటిది? సంఘము అనే ఆయన పెండ్లి కుమార్తెలో నీవు భాగమైయున్నావా? ఆయన కొరకు నీవు పవిత్రంగా ఉంచుకున్నావా? ఆయన రాకడకు నీవు సిద్ధపడకపోయినట్టయితే, కృపగల ఆయన ఆహ్వానానికి ప్రత్యుత్తర మివ్వడంలో ఒక గడియ కూడ ఆలస్యం చేయవద్దని నా ప్రార్థన. విందు నీ కొరకు సిద్ధపరచబడియుంది, రమ్ము![44]

సూచనలు

[1]"సమస్తమును క్రొత్తవి" అని తరువాత ఈ పుస్తకంలో వచ్చే 21:2 మీద కామెంట్సును చూడు. [2]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 234. [3]యెషయా 54:1, 5–7; 62:5; యిర్మీయా 3:14; 31:32; యెహెజ్కేలు 16:8 కూడ చూడు. [4]పాత నిబంధనలో వివాహమనే అలంకారము ఎక్కువ భాగం వ్యతిరేకమైన సందర్భంలో ఉపయోగింపబడింది. ఇశ్రాయేలు ఆత్మ సంబంధమైన తన భర్తయగు యెహోవాకు అపనమ్మకంగా ఉంటూ వచ్చింది. క్రొత్త నిబంధనలో ఈ సింబాలిజం ఎక్కువ అనుకూలమైన విధానంలోనే ఉపయోగింపబడింది. [5]ప్రకటన 3:20లో భోజనము సహవాసానికి సింబాలిజంగా వాడబడింది. [6]వివాహపు ఆచారాలలో మీ ప్రాంతంలో ఉన్న వ్యత్యాసాలను పోలికలను నీవు చూపించవచ్చు. [7]ప్రధానానికి సంబంధించిన ఏర్పాట్లు సహజంగా తల్లిదండ్రులు చూచుకుంటారు. [8]KJV చూడు. [9]ప్రధానానికి పెండ్లి విందుకు మధ్య ఉండే సమయాన్ని పదిమంది కన్యకల ఉపమానం సూచిస్తుంది (మత్తయి 25:1–13). [10]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 215.

[11]తరచుగా ఆహ్వానింపబడిన అతిథులకు పెండ్లి వస్త్రాలు యివ్వబడుతుంటాయి. మత్తయి 22:11, 12 ఈ ఆచారాన్ని ఊహిస్తుంది. ఆ మనిషికి పెండ్లి వస్త్రం యివ్వబడినా, వేసికోనట్టున్నాడు. [12]మత్తయి 22, 25ల్లోని పెండ్లివిందుకు సంబంధించిన ఉపమానాలు ఆనాటి ఆచారాలమీద కొంత వెలుగును చిమ్ముతున్నాయి. నీ శ్రోతలకు ఈ ఉపమానాలు తెలియక ఉండినట్టయితే, చర్చించడానికి సమయం గడప కోరవచ్చు. [13]Samuel J. Stone, "The Church's One Foundation," *Songs of Faith and Praise*, ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1996). [14]అపొస్తలుల కార్యములు 2:47కు సంబంధించి, KJV చూడు. 1 కొరింథీయులకు 12:13కు సంబంధించి, సంఘము శరీరమైయుంది (ఎఫెసీయులకు 1:22, 23). [15]ఆయన తిరిగి వచ్చేవరకు సంఘం క్రీస్తుకు నిజంగా "పెండ్లి చేయబడదు" అని కొందరు నమ్ముతారు – తప్పుడు ప్రతిపాదన మీద ఆధారపడి తప్పుడు తీర్మానానికి వచ్చారు. ప్రధానం యొక్క స్వభావాన్ని వారు అర్థం చేసికోరు. దాని ఆరంభంనుండి సంఘము ఆయనకు పెండ్లి కుమార్తెయై ఉంది. [16]Thomas F. Torrance, *The Apocalypse Today* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 130. [17]మీ ప్రదేశంలో వివాహమునకు సిద్ధపాటును గూర్చిన వింత వివరాలు తెలుపు. [18]అధ్యాయం 19:8లోని పెండ్లి కుమార్తె ఎవరో తెలియక ప్రశ్నలుంటే విషయాన్ని తేటపరచు: పెండ్లి కుమార్తె వేసికొనే పెండ్లి డ్రసు, పరిశుద్ధుల నీతి క్రియలు; గనుక, పెండ్లి కుమార్తె = పరిశుద్ధులు. పెండ్లి కుమార్తె సంఘము అని చెప్పడానికి యిది మరో మార్గం (రక్షింపబడిన వ్యక్తుల కూటమి). [19]17వ అధ్యాయంలో కన్పించే పాపిష్టియైన స్త్రీకి వ్యతిరేకమయ్యింది. వేశ్యకును, పెండ్లి కుమార్తెకును మధ్య చాల తారతమ్యాలు చూపవచ్చు. "బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు" అని ప్రకటన పుస్తకం 4లో కన్పించే పాఠాన్ని చూడు. [20]8వ వచనాన్ని 6:11తో పోల్చు.

[21]"నీతి క్రియలు" అనేది గ్రీకులో ఒక్క పదమే: బహువచనంలో, ఆ పదం "నీతి." "నీతులు" అనడం అసభ్యంగా ఉంటుందని అనేకమంది తర్జుమాదారులు తలంచుతారు. (The KJVలో "righteousness" అని [ఏకవచనం] లో ఉంది. కాని NKJVలో "righteous acts" అని ఉంది.) పెండ్లి వస్త్రాలకు సంబంధించి 22:14 యిలా అంటుంది, "తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు." యేసు రక్తంవలన వస్త్రాలు "శుద్ధీకరింపబడతాయి." అయితే మనము వాటిని విశ్వాసము, విధేయత అనేవాటి ద్వారా ఉదుకుకోవాలి. [22]Robert Mounce, *The Book of Revelation*, The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 340. [23]H. L. Ellison, *1 Peter-Revelation*, Scripture

Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 83. [24]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 247. [25]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 443. [26]వక్త యొక్క గుర్తింపుకొరకు యితర ఐడియాలు యివ్వబడ్డాయి, అందులో పరలోకములోనికి వెళ్లిన నమ్మకమైన హతసాక్షులలో ఒకడు అనేది కూడా చేర్చబడింది. సందర్భానికి దూత సరిగా సరిపోతాడు. వక్త ఎవడైనా పాయింటు ఒకటే: అతడు ప్రభువైన యేసుగాని, తండ్రియైన దేవుడు కాని కారు కాబట్టి ఆరాధింపబడకూడదు. [27]సంగతులను బయలుపరచుతున్నప్పుడు ప్రకటన దర్శనాలు గాని ఉపదేశాలు గాని వ్రాయబడ్డాయి (1:11, 19; 2:1; 10:4; 14:13; 21:5). [28]"తుఫానుకు పైగా లేచుట" అనే పాఠం, ప్రకటన పుస్తకం 2లో 7:14సి మీద నోట్సు చూడు. మనం సువార్త ప్రకటనచేత "ఆహ్వానింపబడ్డాం." (1 కొరింథీయులకు 1:9; 2 థెస్సలొనీకయులకు 2:14 చూడు.) ఆహ్వానాన్ని త్రోసిపుచ్చితే దేవుడు ఏమనుకుంటాడో మత్తయి 22:1–14 చూడు. [29]12వ అధ్యాయంలో పోల్చగల పరిస్థితి ఉంది, స్త్రీని అక్కడ సంఘమని గుర్తించాం, ఆమె పిల్లలను సంఘ సభ్యులని గుర్తించాం. [30]ఈ వ్యాఖ్యానకర్తలు యితర వ్యక్తులను ఆహ్వానికులుగా గుర్తిస్తారు. "రక్షింపబడినవారే గాని సంఘ సభ్యులు కారు" అని వారిని గుర్తించడానికి ఒకడు సాహసించాడు, సంఘమంటేనే యేసు రక్తముచే రక్షింపబడిన జనము అనే నిర్వచనం వాస్తవమైయున్నప్పటికి అతడీ సాహసం చేశాడు. (అపొస్తలుల కార్యములు 20:28; ఎఫెసీయులకు 5:23, 25 చూడు.)

[31]ప్రకటన భాష అక్షరార్థంగా తీసికొనవచ్చుననడానికి యిది రుజువు అని వ్యాఖ్యానించడానికి కొందరు ప్రయత్నించారు. "నిజం" సహజంగానే "అక్షరార్థం" లాంటిది కాదు. Henry Swete యిలా రాశాడు, "సత్యవర్తనము అని గంభీరంగా చెప్పుకొనడానికి వివరాలు అక్షరార్థంగానే నెరవేర్చబడనక్కర లేదు. అపొకలిప్టిక్ ప్రవచనానికి దాని సొంత పద్ధతులు, వ్యాఖ్యాన చట్టాలు ఉంటాయి. వీటిచేత విద్యార్థి నడిపించబడాలి" (Swete, 248). [32]వాస్తవానికి యిది బైబిలు అంతటిని గూర్చి చెప్పబడవచ్చు. [33]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 221. [34]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 173. [35]ప్రకటన (1:2, 9)లోనే ముందుగా "యేసుక్రీస్తును గూర్చిన సాక్ష్యము" అనే విషయాన్ని చూచాం. "యేసునుండి సాక్ష్యమైనా," "యేసుక్రీస్తు సాక్ష్యమును గూర్చియు" అన్నా రెండును ప్రాథమికంగా "సువార్తకు" పర్యాయములే. [36]అక్షరార్థంగా, "నేను సహ బానిసను" అని వక్త అన్నాడు. [37]"యేసును గూర్చిన సాక్ష్యమును" "ప్రవచనంతో" కలుపుతున్నందున (దైవ ప్రేరేపిత ఉపదేశం) ఈ వచనం ప్రత్యేకించి యోహానుకును యితర అపొస్తలులకును చెందుతుందని కొందరి నమ్మకం; ఇది అయ్యుండవచ్చు, కాని అదే పదజాలాలు సాధారణంగా నమ్మకమైన క్రైస్తవులను సూచించడానికి 12:17లో ఉపయోగింపబడింది. ఇక్కడ అదే అర్థం అయ్యుండవచ్చు. ఎటు చూచినా, పాయింటు మార్చబడదు: దేవుడు తప్ప మరెవ్వరూ పూజింపబడకూడదు. [38]దూతలను పూజింపకూడదని పాఠకులు కూడ నేర్చుకొనవలసియుండవచ్చు (కొలస్సయులకు 2:18). [39]దేవదూతలే ఆరాధింపబడకూడదంటే, మర్త్యులైన నరమాత్రులు ఏపాటివారు! (అపొస్తలుల కార్యములు 10:25, 26; 14:11–18 చూడు.) [40]యేసు దేవుడని ఈ లేఖనం పరోక్షంగా రుజువు చేస్తుంది: దేవుడు మాత్రమే పూజింపబడాలి; ఆయన భూమిమీద ఉండగా, యేసు పూజను అంగీకరించారు (యోహాను 9:35–38). యేసును గూర్చి మాట్లాడుతూ, హెబ్రీయులకు 1:6 యిలా అంటుంది, "దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు." దేవుడు మాత్రమే ఆరాధింపబడవలసినందున, యేసు దేవుడైయుండాలి.

[41]*American Heritage Dictionary,* 3rd ed., s.v. "spirit." [42]10వ వచనానికి పలు వ్యాఖ్యానాలు సాధ్యమే. (నవీన తర్జుమాలను పోల్చు.) "Spirit" అంటే పరిశుద్ధాత్మ అని కొందరు వ్యాఖ్యానిస్తారు. యేసును గూర్చిన ప్రత్యక్షతలో పరిశుద్ధాత్మ యొక్క భాగాన్ని గుర్తించి "ఆత్మ" స్థలంలో కొందరు "ప్రేరేపణ" అనే మాట ఉపయోగిస్తారు. "ఆత్మ" అనేదాన్ని "గాలియని" "శ్వాసయని" చెప్పవచ్చు గనుక యేసును గూర్చిన సాక్ష్యము "జీవపు ఊపిరి" అని అంటారు. 10వ వచనపు మాటలకు అర్థం ఏమైయున్నా, "యేసు" అనే పదం మీద నొక్కి చెప్పబడుతుంది. తీర్మానం చివరకు అదే: హెచ్చింపబడవలసినవాడు యేసు. [43]పరలోకపు పెండ్లికి సంబంధించి కూడ యేసే హెచ్చించబడ్డారు. భూసంబంధమైన వివాహం సాధారణంగా పెండ్లి కుమార్తె చుట్టు తిరుగుతుంది, అయితే ఈ పెండ్లి "గొఱ్ఱెపిల్ల యొక్క పెండ్లి" (7 వ.). [44]ఈ పాఠాన్ని నీవు ప్రసంగంగా వాడితే, వెంటనే ప్రత్యుత్తరమివ్వాలని నీవు శ్రోతలను ప్రోత్సహించాలి.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. దేవునికిని, నరునికిని మధ్యనున్న బాంధవ్యాన్ని ఉదహరించడానికి పాత, క్రొత్త నిబంధనలలో ఉపయోగింపబడిన వివాహపు సింబాలిజంను చర్చించు. సంఘము క్రీస్తు పెండ్లి కుమార్తె పౌలు ఉపదేశానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపు.
2. సంఘము క్రీస్తు పెండ్లి కుమార్తె అయినప్పుడు, ప్రభువు సంఘంలో సభ్యుడైయుండుట ఎంత ప్రాముఖ్యం?
3. సంతోషపడి ఉత్సయించడానికి విందు అనే సింబాలిజం ఎలా వాడబడింది?
4. వస్త్రములు ధరించడం అనే అలంకారంలో ప్రవర్తన మార్పు అనేది ఎలా తెలుపబడింది?
5. యూదుల వివాహపు ఆచారాలను చర్చించు. ప్రధానం, ప్రధానానికిని వివాహపు ఉత్సవానికిని మధ్య కాలానికి ప్రత్యేక శ్రద్ధను చూపుతూ.
6. నీవు హాజరైన ఒక సంతోషకరమైన పెండ్లిని గూర్చి చెప్పు. ప్రభువైన యేసునకు మనకు మధ్యగల సంబంధాన్ని ఆ సంతోషకరమైన సమయం ఎలా ఉదహరిస్తుంది?
7. పెండ్లికి పెండ్లి కుమార్తె సిద్ధపడడంలో, వెడ్డింగ్ డ్రస్ సెలెక్టు చేయడంలో ప్రాముఖ్యమైన భాగమైయుంటుందా? ప్రకాశమానములును నిర్మలములునైన సన్నని నారవస్త్రములు అని లేఖనం చెప్పింది. దాని అర్థం నీవు ఏమనుకుంటావ్?
8. "జీవిత వస్త్రాలు" ఎలా శుద్ధి చేయబడ్డాయి? మన జీవితాలు పవిత్రంగా ఉంచుకొనడం అవసరమా?
9. మన పాఠం డబల్ సింబాలిజంను తెలుపుతుంది: పెండ్లి కుమార్తె అంటే సంఘము అని, ఆహ్వానించబడిన అతిథులు సంఘ సభ్యులేయని. ప్రకటనలో ముందుగా డబల్ సింబాలిజంను ఎదుర్కొన్నామా?
10. వివాహపు విందుకు పిలువబడినవారు ఏ భావంలో ''ధన్యులు?'' ఆహ్వానించబడితేనే చాలా? లేక మనం ఆహ్వానాన్ని *అంగీకరించాలా?*
11. పరలోకపు వక్త ఎదుట ఆరాధించడానికి యోహాను ఎందుకు పడియుంటాడు? (ఇది అభిప్రాయానికి సంబంధించిన ప్రశ్న, తప్పు రైటు అనే జవాబు ఉండదు.)
12. మనం దూతలను పూజించాలా? ముఖ్యమైన మత నాయకుల ముందు మనం పడవలెనా? ఎందుకు?
13. "యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచన సారము" అనేదానికి సాధ్యమైన అర్థాలను చర్చించు.



గొఱ్ఱెపిల్ల పెండ్లివిందు (19:7–9)